భైంసా: మాట్లాడుతున్న ఆర్డీవో కోమల్ రెడ్డి

దిలావర్‌పూర్ : కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మామడలో ర్యాలీ తీస్తున్న అధికారులు

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు, జూనియర్ కళాశాలు,కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో పలు వీధుల గుండా ర్యాలీ తీసి ఓటు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. – న్యూస్ నెట్‌వర్క్

నిర్మల్ టౌన్: విద్యుత్‌శాఖ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

సారంగాపూర్ : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో..

కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో..

ముథోల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కడెం మండల కేంద్రంలో ర్యాలీ తీస్తున్న జీజేసీ సిబ్బంది

పెంబి మండల కేంద్రంలో ర్యాలీ తీస్తున్న అధికారులు

తానూర్‌లో ర్యాలీ తీస్తున్న అధికారులు

కుభీర్‌లోని అన్నబావు సాటే కూడలిలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సోన్‌లో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

ఖానాపూర్ టౌన్: ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

దస్తురాబాద్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు

హోమియో క్లినిక్ ప్రారంభం

నిర్మల్ టౌన్: క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ టౌన్, జనవరి 25: నిర్మల్ జిల్లా కేంద్రంలోని వసుంధర ఇంటీరియర్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ హోమియో క్లినిక్‌ను నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. జిల్లాలో వైద్య రంగం అభివృద్ధి చెంది ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, బీజేపీ నాయకులు అయ్యన్నగారి రాజేందర్, ఫణిందర్‌రావు, అరవింద్, సుదర్శన్, రాజేందర్ రెడ్డి, భాస్కర్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

నేడు ట్రాక్టర్ ర్యాలీ

భైంసా, జనవరి, 25 : అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్‌లో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే. రాజు అన్నారు. గురువారం పట్టణంలో విశ్రాంతి భవనం ముందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కనీస మద్దతు ధర చట్టం, రైతు రుణమాఫీ, రైతు ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, మృతి చెందిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. లఖింపూర్ ఖేరిలో రైతులను చంపిన కేంద్ర మంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉదయం 11 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నామని రైతులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇందులో నాయకులు గంగాధర్, విఠల్ ఉన్నారు.

వరి పొలాలను సందర్శించిన ఏవో

రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్

సోన్, జనవరి 25: మండల కేంద్రంలో రబీలో సాగు చేస్తున్న వరి పొలాలను జిల్లా ఏవో అంజిప్రసాద్ గురువారం సందర్శించారు. వరిలో మొగి పురుగు, జింక్ లోప లక్షణాలను గమనించి రైతులకు సూచనలు, సలహాలు చేశారు. ముదురు నారును నాటేటప్పు డు నారు కొనలను తుంచి నాటు వేయాలని, నాట్లు వేసిన 10 నుంచి 15 రోజుల్లో కార్బోఫ్యురాన్ 3జీ గుళికలు ఎకరానికి పది కిలోలు చొప్పున లేదా క్లాప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు ఎకరానికి 8 కిలోలు లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 0.4జీ గుళికలు నాలుగు కిలోలు చల్లుకోవాలన్నారు. వరిలో జింక్ లోపం సాధారణంగా నాటిన రెండు వారాల నుంచి నాలుగు వారాల్లో జింక్ లోపం లక్షణాలు కన్పిస్తాయని మొ క్కలు గిడసబారుతాయని, గిడసబారిన మొక్కలపై బ్రౌన్ ఇటుక రంగు మచ్చలు కన్పిస్తాయన్నారు. కావున రైతులు 400 గ్రా ముల జింక్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఏవో వినోద్, శాస్త్రవేత్త విజయ్, ఏఈవో అంబాజీ, రైతులు వెంకటరమణ, శ్రీనివాస్, రాజేశ్వర్ రైతులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు

సోన్, జనవరి 25 : హైదరాబాద్‌లో నిర్వహించే కాంగ్రెస్ నాయకుల బీఎల్‌ఏల సమావేశానికి నిర్మల్, సోన్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు గురువారం డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ఆధ్వర్యంలో తరలివెళ్లారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే బీఎల్‌ఓల సమావేశానికి సుమారుగా 50 మంది తరలివెళ్లినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తరలివెళ్లిన వారిలో సాద సుదర్శన్, బొంపాల చిన్నయ్య, మధుకర్‌రెడ్డి,ఎంబరి గంగాధర్, రాజనర్సింహారెడ్డి, నర్సారెడ్డి, పద్మకర్, వేణు ఉన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

భైంసా, జనవరి, 25 : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ రాజారెడ్డి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్స్‌ను దశల వారీగా పిలుస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సత్ప్రవర్తన కలిపిన వారిపై షిట్స్‌క్లోస్ గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామన్నారు. అంతేగాకుండా రౌడీ షీటర్స్ ఎవరైనా ఇబ్బంది పెడితే తమకు నిరభ్యరంతంగా ఫిర్యాదు చేయాలని సీఐ సూచించారు. ఇందులో ఎస్ఐలు సందీప్, అమోస్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఉదారత

కుంటాల, జనవరి, 25: మండలంలోని లింబా (కే) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మిట్టపల్లి నర్సయ్య వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గురువారం పాఠశాల విద్యార్థులకు రూ. 9 వేల విలువ గల టై, బెల్టులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆనంద్‌రావు, ఎంపీటీసీ సునంద గిరీశ్, ఎస్ఎంసీ, వీడీసీ సభ్యులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఖానాపూర్ టౌన్, జనవరి 25: రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్ఐ లింబాద్రి అన్నారు. గురువారం పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్ హాల్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్ కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఆటో డ్రైవర్లు, పోలీసులు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్‌కు తరలింపు

ఖానాపూర్, జనవరి 25: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి చూపుతో బాధపడుతున్న 10 మందిని ఉచిత కంటి ఆపరేషన్‌కు గురువారం తరలించారు. ఖానాపూర్, కడెం, పెంబి మండలాలకు చెందిన పలువురు మోతేబిందు, కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించినట్లు వైద్యులు పేర్కొన్నారు. రోగులను నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ దవాఖానకు పంపించినట్లు చెప్పారు. వైద్యులు వై. భీమారావు, లయన్స్ క్లబ్ సభ్యులు జితేందర్, సంజీవ్‌రావు, శ్రీనివాస్, వెంకటస్వామి, చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
CHANGE OF NAME
★I, PASARTI RAMESH, S/O BUCHAIAH (Old name) R/o. H.No. 3-111/1, Laxmikanthapur, Mdl: Dandepalli, Dist: Mancherial. have Changed my Surname as PASARTHI RAMESH S/o BUCHAIAH (New Name).
NTK-317336

SALE DEED DOCUMENTS LOST
I MOHD ABDUL AHAD S/o. ABDUL QUADER, Age:59 years, Occ: Government Servant, R/o. H.No.6-47 Nal Sab Galli, Mudhole, R/M. Mudhole, Dist: Nirmal,That, on 29.12.2023 I was travelling on my bike from my house to my BSNL office with my bag in which my original sale deed bearing Doc. No. 1027/2004 was kept missed in the middle way If found please inform the following number.
Cell: 8985805112

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

గణతంత్ర వేడుకలకు కార్యాలయాలు ముస్తాబు

దస్తురాబాద్,జనవరి 25 : గణతంత్ర దినోత్సవానికి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు ముస్తాబు అవుతున్నాయి. ఈ సందర్భంగా సున్నాలు వేసి, మామిడి తోరణాలు, జాతీయ జెండాలను, డిజైనింగ్ రంగు రంగుల పేపర్లను, అతికిస్తున్నారు. పాఠశాలల ఆవరణలో, కార్యాలయాల ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పిచ్చి మొక్కలను, చెత్త చెదారాలను తొలగించారు. గణతంత్ర వేడుకలను నిర్వహించేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు అంతా సిద్ధం చేస్తున్నారు.

● ఖానాపూర్‌లో..

ఖానాపూర్, జనవరి 25: శుక్రవారం జరుగ నున్న గణతంత్ర వేడుకల నిర్వహణకు ఖానాపూర్ పట్టణం ముసాబైంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, సబ్‌స్టేషన్, ఫైర్‌స్టేషన్, పోలీస్ స్టేషన్‌తో పాటు యువజన, పలు రాజకీయ పార్టీ కార్యాలయాల్లో నేడు త్రీవర్ణ పతాకాలను ఆవిష్కరించేందుకు అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఉదయం 7.30 గంటల నుంచి జెండాల ఆవిష్కరనలు ప్రారంభమై 9 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో ఎగిరే జెండాతో వేడుకలు ముగుస్తాయి. ఈ ఆవిష్కరణల్లో ప్రజలు, పలుశాఖల అధికారులు భారీగా హాజరు కానున్నారు. కాగా జెండా ఆవిష్కరణలు చేసే ప్రదేశాల్లో గురువారం మున్సిపల్ సిబ్బంది పారిశుభ్రత పనులు చేపట్టారు.

దస్తురాబాద్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో కటింగ్ పేపర్లను అతికిస్తున్న విద్యార్థులు

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

దస్తురాబాద్ : అవగాహన కల్పిస్తున్న డీఆర్‌వో సిద్దార్థ్

దస్తురాబాద్,జనవరి 25 : అడవుల సంరక్షణ, వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని డిప్యూటీ రేంజ్ అధికారి సిద్ధార్థ్ అన్నారు. మండలంలోని ఎర్రగుంటలో గురువారం అడవుల రక్షణపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టినా, విద్యుత్ వైర్లు పెట్టిన కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే వన్య ప్రా ణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అడవులు,వన్యప్రాణుల సం రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, సర్పంచ్ భూక్యా బిల్ సింగ్, ఎఫ్‌బీవో లక్ష్మి నర్సయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భైంసా, జనవరి, 25 : పట్టణంలోని కిసాన్ గల్లీలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు ప్రకృతి సమతుల్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యుడు డా. విఠల్ మాట్లాడుతూ జంతు సంక్షేమం కోసం ప్రతి పౌరుడు విధిగా పాటించాల్సిన విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఇందులో గెలిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈయన వెంట ప్రధానోపాధ్యాయులు భోజన్న, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

పథకాలు రైతులకు అందేలా చూడాలి

● ఎమ్మెల్యే రామారావు పటేల్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

కుభీర్, జనవరి 25 : ఆరుగాలం కష్టించి పనిచేసే రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందని అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు చేరేలా చూడాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం మండలకేంద్రం కుభీర్ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్క్‌ఫెడ్ సౌజన్యంతో స్థానిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన మార్క్‌ఫెడ్ రాష్ట్ర సంచాలకుడు రేకుల గంగాచరణ్‌తో కలిసి ప్రారంభించారు. ఏఎంసీ, వ్యవసాయశాఖ, పీఏసీఎస్, మార్క్‌ఫెడ్ అధికారులు సమన్వయంతో రైతులు పండించిన ప్రతి గింజను ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం జడ్పీ హైస్కూల్‌లో చదువులతల్లి సరస్వతీ దేవి నూతన విగ్రహాన్ని ప్రతిష్టించారు. సర్పంచ్ పానాజీ విజయ్ కుమార్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర సం చాలకుడు, సహకార సంఘం చైర్మన్ రేకుల గంగాచరణ్, బాసర జడ్పీటీసీ వై.రమేశ్, వైస్ ఎంపీపీ మొహియొద్దిన్, సీనియర్ నాయకులు పుప్పాల లింగం, ఏశాల దత్తాత్రి, తహసీల్దార్ సోము, ఏడీఏ వీణ, ఏఓ వికార్ అహ్మద్, ఏఈవో అశ్విని, డీఎం ప్రవీణ్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈవో ఎగ్గం క్రాంతి కుమార్, ఏఎంసీ కార్యదర్శి గంగన్న, ఎస్సై ఎండీ షరీఫ్, మాజీ ఎంపీపీలు బోయిడి విఠల్, వడ్నం జ్యోతి నాగేశ్వర్, సావుల మ ల్లన్న, బందెల శంకర్, వి.మోహన్, బందెల సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

ప్రొసిడింగ్ కాపీ అందజేత

భైంసాటౌన్, జనవరి, 25 : ముథోల్ మండలంలోని చించాలలో పద్మశాలీ సంఘం భవన నిర్మాణానికి సంబంధించిన రూ. 2.50 లక్షల ప్రొసీడింగ్ కాపీని మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి గురువారం పద్మశాలీ సంఘం సభ్యులు దేగాంలో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, సర్పంచ్ మరీబా, మాజీ ఎంపీటీసీ లక్ష్మ ణ్, తరోడా మాజీ సర్పంచ్ అరీఫ్, రాజేశ్వర్, సుధాకర్, సంఘం అధ్యక్షుడు దాసరి నవీన్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

సోన్, జనవరి 25 : మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం సైబర్ నేరాలపై ఎస్సై సంతోషం రవీందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి బాగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలపై ఆయన అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

30 న వేలం పాట

భైంసా, జనవరి, 25 : వివిధ నేరాల్లో జప్తు చేసిన వాహనాలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆదిలాబాద్ ఆదేశాలతో ఈ నెల 30న వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ నజీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో ఆరు ద్విచక్రవాహనాలు, ఒక ఆటో ఉన్నాయని, ఆసక్తి గల వారు రూ. 50 శాతం ఈఎండీ చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలన్నారు. ఉదయం 11.30 గంటలకు ఈ వేలంపాట ఉంటుందని, ఇతర వివరాలకు ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

చిన్నారులకు రెటీనా పరీక్షలు చేయించాలి

భైంసా, జనవరి, 25 : చిన్నారులకు పుట్టిన 20– 30 రోజుల మధ్య సంపూర్ణ రెటీనా పరీక్షలు చేయించాలని డా. రాణి పద్మజా కుమారి అన్నారు. గురువారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రెటీనాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవ తేదీ కంటే ముందు జన్మించిన శిశువులు అంధులయ్యే ప్రమాదం అత్యధికమని, పుట్టిన 30 రోజుల లోగా తప్పనిసరిగా పరీక్షించుకోవాలని సూచించారు. డా. అనిల్, డా. ఐశ్వర్య, ఎల్‌వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ అడ్మినిస్ట్రేటర్ సందీప్, సాయన్న, ఓంప్రకాశ్, ప్రవీణ్, కిషన్, బాబు, సుశీల్, తదితరులు ఉన్నారు.